# అక్రమ కట్టడాలతోనే అగ్ని ప్రమాదాలు

## వాటిని రెగ్యులరైజ్ చేయడం ఆపాలి: కిషన్ రెడ్డి



ఫైర్ యాక్సిడెంట్ జరిగిన మాల్‌ను పరిశీలిస్తున్న కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్, వెలుగు:**

హైదరాబాద్‌లో తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనికి కారణం అక్రమ నిర్మాణాలేనని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసం అక్రమంగా నిర్మించిన బిల్డింగులను రెగ్యులరైజ్ చేయడంతో, వాటిలో నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారని.. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. జీహెచ్ఎంసీకి డబ్బులు కావాల్సినప్పుడల్లా అక్రమ నిర్మాణాలను రెగ్యులరైజ్ చేయడం సరికాదన్నారు. అక్రమ నిర్మాణాలను రెగ్యులరైజ్ చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఫైర్ యాక్సిడెంట్ జరిగిన సికింద్రాబాద్ నల్లగుట్టలోని మాల్‌ను శుక్రవారం కిషన్ రెడ్డి పరిశీలించారు. కాచిబౌలి బస్తీలో పర్యటించారు. కలెక్టర్ అమోయ్ కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో సికింద్రాబాద్‌లోని రూబీ హోటల్, బోయిగూడ, రాణిగంజ్ తదితర ప్రాంతాల్లో భారీ అగ్ని ప్రమాదాలు జరిగాయని.. అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ, ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. 'డెక్కన్ స్పోర్ట్స్ బిల్డింగులో పెద్ద ప్రమాదమే జరిగింది. అయితే అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదు. ఇప్పటికీ బిల్డింగు నుంచి మంటలు వస్తూనే ఉన్నాయి. ఫైర్ సిబ్బంది లోపలికి వెళ్లే పరిస్థితి లేదు. ఒకవేళ బిల్డింగ్ పడిపోయినా, మంటలు అదుపులోకి రాకపోయినా ఊహించని నష్టం జరిగేది. ఇప్పటికే మంటల ధాటికి చుట్టు పక్కల ఇండ్లు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం దీన్ని సీరియస్‌గా తీసుకోవాలి. సిటీలో రెసిడెన్షియల్ ఏరియాల్లో వేలాది భవనాల్లో వేర్ హౌస్‌లు, గోడౌన్లు ఉన్నాయి. వాటన్నింటిలో తనిఖీలు చేపట్టడంతో పాటు సిటీకి దూరంగా తరలించాలి. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే పలు మార్లు కోరాను" అని చెప్పారు.

**15 కుటుంబాలకు ఆర్థిక సాయం..**

అగ్ని ప్రమాదం వల్ల కాచిబౌలి బస్తీ వాసులు ఇబ్బందులు పడ్డారు. అక్కడ కిషన్ రెడ్డి పర్యటించి బస్తీవాసులతో మాట్లాడారు. ఆందోళన పడొద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇండ్లు దెబ్బతిన్న 15 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. దట్టమైన పొగతో స్థానికులు శ్వాస సంబంధ సమస్యలతో బాధపడుతున్నారని, బస్తీలో మెడికల్ క్యాంప్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో అధికారులు వెంటనే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. కాగా, ప్రమాదం జరిగిన బిల్డింగ్‌ను కలెక్టర్ అమోయ్ కుమార్ పరిశీలించారు. కాచిబౌలి బస్తీలో పర్యటించారు. బిల్డింగులో గల్లంతైన వారి కోసం డ్రోన్ల ద్వారా గాలిస్తున్నామని చెప్పారు. ఇంకా ఆచూకీ దొరకలేదని తెలిపారు.



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# జనావాసాల మధ్య గోదాములా?

- ఆదాయం కోసమే ప్రభుత్వ ఆరాటం: కిషన్‌రెడ్డి
- అగ్నిప్రమాద భవనం పరిశీలన

రాంగోపాల్‌పేట్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసమే ఆరాటపడుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. నగరంలోని జనావాసాల మధ్య గోదాములు, వేర్‌హౌస్‌లు కొనసాగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. శుక్రవారం సికింద్రాబాద్‌లో అగ్నిప్రమాదం జరిగిన భవనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జీహెచ్‌ఎంసీకి డబ్బులు అవసరమైనప్పుడల్లా అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా జనావాసాల మధ్య ప్రమాదకరంగా ఉన్న వాణిజ్య భవనాలపై సర్వే నిర్వహించి, వాటిని దూర ప్రాంతాలకు తరలించాలని సూచించారు. కొందరు వ్యాపారులు ఇతర రాష్ట్రాల కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని.. ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్కువగా వారే బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన కాచీబౌలిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. బీజేపీ డాక్టర్స్ సెల్ ద్వారా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించి మందులు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు తమ ఇళ్లు దెబ్బతిన్నాయని, ఆదుకోవాలని కోరగా.. పాక్షికంగా దెబ్బతిన్న 15 ఇళ్ల వారికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున సాయం అందించారు. ఇప్పటికే భవనంలోని రెండు అంతస్తులు శిథిలమయ్యాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అన్నారు. ఇంకా భవనం లోపలికి వెళ్లే పరిస్థితి లేదన్నారు. డ్రోన్ కెమెరాతో పరిశీలిస్తున్నామని, పొగ తగ్గగానే లోపలికి వెళ్లి, పరిశీలించే అవకాశం ఉందని చెప్పారు. ఇంకా మృతదేహాలను గుర్తించలేదన్నారు.



దక్కన్ స్పోర్ట్స్ నిట్‌వేర్ మాల్‌లో శుక్రవారం స్వల్పంగా చెలరేగిన మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

## నిబంధనలకు పాతరేసి..

# అగ్నికి ఆజ్యం పోసి

- వాణిజ్య భవనాల్లో కనిపించని అగ్నినిరోధక వ్యవస్థ
- చట్టంలో లొసుగులే కారణం.. సవరిస్తేనే ఫలితం



దక్కన్ మాల్ సమీప బస్తీ వాసులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



గల్లంతైన తమ వారి ఆచూకీ కోసం మాల్ ఎదుట ఎదురుచూస్తున్న సంబంధీకులు

ఈనాడు-సిటీ బ్యూరో ప్రధాన ప్రతినిధి

నగరంలో ఎలాంటి అగ్ని నిరోధక వ్యవస్థలేని వాణిజ్య భవనాలు, గోదాములు దాదాపు లక్షన్నర వరకు ఉంటాయని అంచనా. మరి ఈ నిర్మాణాలన్నీ అక్రమమా అంటే అదేం లేదని అధికారులు సమాధానం ఇస్తున్నారు. 15 మీటర్ల ఎత్తులో అంటే అయిదంతస్తుల వరకు నిర్మించే వాణిజ్య భవనాలకు అగ్నిమాపక శాఖ నుంచి ఎటువంటి అనుమతి అవసరం లేదు. ఈ లొసుగే నగరంలో వేల సంఖ్యలో అగ్ని నిరోధక వ్యవస్థను లేకుండానే భవనాలు నిర్మించేస్తున్నారు. సికింద్రాబాద్ దక్కన్ మాల్‌లో భారీ అగ్ని ప్రమాదాన్ని అదుపు చేయలేకపోవడానికి ప్రధాన కారణం ఆ భవనంలో అగ్నిమాపక వ్యవస్థ లేకపోవడమే. 15 మీటర్ల ఎత్తు నిబంధనను మార్చేసి అంతస్తులతో సంబంధం లేకుండా ప్రతి వాణిజ్య భవనం అగ్నిమాపక శాఖ నుంచి అనుమతి తీసుకోవాలన్న నిబంధనను పెట్టాలని ఏడాది క్రితమే జీహెచ్‌ఎంసీ అగ్నిమాపక శాఖకు లేఖ రాసింది. ఇప్పటికే నిర్మించిన భవనాల్లో అగ్నినిరోధక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడానికి ఏడాది సమయం ఇవ్వాలని కోరింది. అయినా ఇప్పటివరకు దీనిపై అగ్నిమాపక శాఖ చర్యలు తీసుకోలేదు.

| పాల్గొన్న అగ్నిమాపక సిబ్బంది | | |
|---|---|---|
| డీఎఫ్‌వోలు | : | 4 |
| ఏడీఎఫ్‌వోలు | : | 6 |
| స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు | : | 12 |
| ఆర్ఎఫ్‌వోలు | : | 2 |
| అగ్నిమాపక సిబ్బంది | : | 110 |
| జలమండలి ట్యాంకర్లు | : | 60 |
| ఫైరింజన్లు | : | 22 |

### అయిదంతస్తులే ఎక్కువ..

పాఠశాలలు, కాలేజీలు, ఆస్పత్రులను ఏర్పాటు చేసే భవనాలకు



బస్తీ వాసులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## పొగ.. బూడిద

[illegible]

[illegible]

### రెండంతస్తులు శిథిలమయ్యాయి: కలెక్టర్

[illegible]